www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 264 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 13 శనివారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 264 | Rangareddy | Editor : Yela.Purushotham | 13 Saturday, December 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## గెలిపించండి... ఐదేండ్లు అండగా ఉంటా





- గ్రామంలో విద్యా, వైద్యానికి మొదటి ప్రాధాన్యత
- యువతకు క్రీడా ప్రాంగణం, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి
- కాగజ్ ఘాట్ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా
- కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- కాగజ్ ఘాట్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహా రెడ్డి
- మద్దతు దారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 ( నగరనిజం ) : సర్పంచ్ గా గెలిచిన తరువాత ఐదేండ్లు అండగా ఉంటానని, ఓటర్లు ఆలోచించి కత్తెర గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం కల్పించాలని కాగజ్ ఘాట్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలో మద్దతు దారులతో కలిసి సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతున్నారని అన్నారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కొరకు కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పక్షాన నిలబడి, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరిం చేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కులాలకు, మతాలకు అతీతంగా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పేద ప్రజల సమస్యలను తీర్చడానికి ఎన్నికల్లో వచ్చానని, తనను గ్రామ ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడతానన్నారు. కావున గ్రామ ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీ గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మొత్కుపల్లి సర్పంచిగా గెలిపించి ఆశీర్వదించండి..

### యొనగళ్ల సంపూర్ణ రాములు..



**మొయినాబాద్, 12డిసెంబర్ (నగర నిజం):** మోత్కుపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సర్పంచిగా గెలిపించాలని యానగళ్ళ సంపూర్ణ రాములు అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కావడంతో శుక్రవారం ఇంటింటి ప్రచారంతో పాటు ర్యాలీ నిర్వహించారు గ్రామంలో ఉన్న సమస్యలను అందరితో కలిసి అభివృద్ధి చేసేందుకు సర్పంచిగా కొమరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు గ్రామంలో రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామస్తులతో అందరితో కలిసి కృషి చేసేందుకు ఈ అవకాశం కల్పించాలని పేర్కొన్నారు మండలానికి దూరంలో ఉన్నందుకు అభివృద్ధి చెందలేకపోతుందని అన్నారు ప్రస్తుతం ఈ గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశం వచ్చింది అని సర్పంచిగా ఫ్రోగ్రాం గుర్తుకు ఓటు వేసి సంపూర్ణ రాములు గెలిపించుకోవాలని కోరారు నాయకులు యువకులు మహిళలు గ్రామస్తులందరూ సహకరించి సర్పంచిగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమీమా



- ఆశీర్వదించండి.. గెలిపించండి అంటూ జోరుగా ప్రచారం
- తండాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- మంగళగడ్డ తండా, మర్లకుంట తండాల్లో ఇంటింటా ప్రచారం
- ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 ( నగరనిజం ) : యాచారం మండలం కురుమిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమీమా ( పంతులమ్మ ) ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కురుమిద్ద అనుబంధ గ్రామమైన మంగళగడ్డతండా, మర్లకుంట తండాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోపలి ఏమిమా ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి ఏమీమా మాట్లాడుతూ... గ్రామంలో మహిళలు గ్రామస్తులు తమకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతా నని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబాలల్లో వెలుగులు నింపేం దుకు కృషి చేస్తానని తెలిపారు. ఇతరుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రజలకు సేవ చేసుకుంటూ గ్రామా భివృద్ధికి కృషి చేయడమే తమ ధ్యేయమని అన్నారు. ఆశీర్వదించి గెలిపిస్తే.. గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. సీసీ కెమెరాలు, అంతర్గత మురికి కాలువలు, విద్యుత్ దీపాలు, మంచినీటి సరఫరాను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఫించన్లు మంజూరుకు కొరకు కృషి చేస్తానని తెలిపారు. విద్యాభివృద్ధికి కోసం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తానన్నారు. పదవి కోసం రాలేదని.. ప్రగతి కోసం వచ్చానని పేర్కొన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమ ని అన్నారు. తండాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్థానని స్పష్టం చేశారు. తాను గ్రామ ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దతూప్ర సర్పంచ్‌గా అంకం సుమలత రాజు యాదవ్





- పెద్దతూప్రలో దూసుకుపోయిన కారు
- 119 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ సీటును కైవసం చేసుకున్న అంకం సుమలత

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామపంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీ సత్తా చాటింది. ఈ మేరకు ఆ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన అంకం సుమలత రాజు యాదవ్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి బొద్దం యాదమ్మ అంజయ్య పై 119 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మరోవైపు గట్టి పోటీ ఇస్తారు అనుకున్న సిట్టింగ్ సర్పంచ్ చిటికెల వెంకటయ్య సతీమణి చిటికెల పద్మావతి ఈసారి పంచాయతీ పోరులో మూడో స్థానానికి పరిమితమయ్యారు. శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర లో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగింది. ఈ మేరకు ఆ పార్టీ శంషాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు సిట్టింగ్ సర్పంచ్ చిటికెల వెంకటయ్య పార్టీని బలోపేతం చేయడంలో సఫలీకృతులయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధిస్తూ వచ్చిన ఆయన ఈసారి పంచాయతీ పోరులో చతికిల పడ్డారు. నువ్వా నేనా అన్నట్లుగా సాగిన గ్రామపంచాయతీ ఎన్నికల సంగ్రామం లో కారు పార్టీ దూసుకెళ్లింది. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ తమ పార్టీ అభ్యర్థిగా అంకం సుమలత రాజు యాదవ్ ను సర్పంచ్ పదవికి బరిలో దింపారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తరఫున బొద్దం యాదమ్మ అంజయ్య బరిలో దిగగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ సర్పంచ్ చిటికెల వెంకటయ్య తన సతీమణి చిటికెల పద్మావతిని బరిలో దింపారు. అయితే గురువారం నాడు జరిగిన హోరాహోరి పోరులో అంకం సుమలత రాజు యాదవ్ కు మొత్తం 602 ఓట్లు రాగా, బొద్దం యాదమ్మ అంజయ్య కు 483 ఓట్లు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిటికెల పద్మావతి వెంకటయ్య కు 453 ఓట్లు, మరో అభ్యర్థి దిద్యాల శారద యాదగిరికి 154 ఓట్లు వచ్చాయి. దీంతో తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి బొద్దం యాదమ్మ అంజయ్య పై 119 ఓట్ల మెజార్టీతో అంకం సుమలత రాజు యాదవ్ విజయం సాధించి సర్పంచ్ సీటును కైవసం చేసుకున్నారు.

### సర్పంచ్ సుమలతకు అభినందనలు తెలిపిన శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్

పెద్దతూప్ర గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన అంకం సుమలత రాజు యాదవ్ ను శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ తో పాటు ఆ పార్టీ నేతలు మాజీ సర్పంచ్ రమేష్, పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు అభినందించారు.

## రెడ్డిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సర్పంచ్ గా గెలిపించండి...

- రెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థి మామిడి మోహన్ రెడ్డి




**మొయినాబాద్,12 డిసెంబర్ (నగర నిజం):** రెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు సర్పంచి గా గెలిపించాలని మామిడి మోహన్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని చివరి రోజు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఉంగరం గుర్తుకు ఓటేసి సర్పంచ్గా గెలిపించాలని హోటల్ రకు విజ్ఞప్తి చేశారు రెడ్డిపల్లి గ్రామాన్ని ప్రజలకు సమస్యలు లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు గ్రామంలో ఉన్న సమస్యలు ప్రజలతో కలిసి అభివృద్ధి చేసేందుకు ధనవంతు శాసశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రజలే నా బలగం ప్రజలతోనే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా కన్వేటివ్ ఉంటూ కృషి చేస్తానని పేర్కొన్నారు రెడ్డి పల్లి సర్పంచిగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

13 శనివారం, డిసెంబర్ 2025

## తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి సన్మానంలో గ్రామస్తుల ఉత్సాహం




**షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం) :**కొత్తూరు మండల పరిధిలోని తీగాపూర్ గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన జయప్రద జగన్మోహన్ రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. విజయం అనంతరం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో చేరి పూలమాలలతో, శాలువాలతో సత్కారం చేస్తూ ఐక్యంగా అభినందనలు తెలిపారు. తీగాపూర్ ప్రధాన వీధుల గుండా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించిన గ్రామస్తులు డప్పుల నాదంతో, నినాదాలతో వాతావరణాన్ని సందడిగా మార్చారు. గ్రామ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని జయప్రద జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## బుగ్గోనీగూడలో సర్పంచ్ బుగ్గ సాలయ్యకు ఘన సన్మానించిన వార్డు నెంబర్ బుగ్గ ప్రభాకర్



**షాద్‌నగర్, 12 డిసెంబర్ (నగర నిజం):** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ బుగ్గ సాలయ్యను వార్డు నెంబర్ ప్రతినిధి బుగ్గ ప్రభాకర్ పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, నూతన వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

## నూతన గ్రామ సర్పంచ్లకు ఘన సన్మాన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్



**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 12 నగర నిజం** కేశంపేట్ మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట్‌లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నివాసంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ నరేందర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి నూతన సర్పంచ్లు కృషి చేస్తారని ఈ సందర్భంగా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అతడే ఒక సైన్యం మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

- **నూతన సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీపీ**



**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 12 నగర నిజం** కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ బెల్టులో మరోసారి తన రాజకీయ చతురతను, అచంచల పట్టుదలని చాటుకున్న మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హడావిడి లేకుండా, ఆర్భాటాలు చూపకుండా, ప్రచారంలో కనిపించ కుండానే తన అభ్యర్థులను ఘనవిజయాలతో గెలిపించు కోవడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది .మల్లాపూర్, మల్లాపూర్ తండా, మక్తగూడ వంటి కీలక గ్రామాల్లో తిరుగులేని విజయాలు నమోదు అయ్యాయి. అభ్యర్థులకు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు ఎదురైనా తన వ్యూహాత్మక నిర్ణయాలతో ప్రతీ అడ్డంకిని అధిగమించి అభ్యర్థులను విజయతీరాలకు చేర్చడంలో కీలకపాత్ర పోషించారు. మల్లాపూర్‌లో నరసింహా రెడ్డి, మల్లాపూర్ తండాలో మీనాక్షి దశరథ్ నాయక్, మక్తగూడలో బోకుల శ్రీరాములు గెలుపొందడంతో ఈ బెల్టులో పిన్నింటి మధుసూదన్ రెడ్డి “అతడే ఒక సైన్యం” అని పేరుపొందారు. ప్రచారంలో పెద్దగా కనిపించకపోయినా తమ నాయకుడు వెన్నంటే ఉన్నారనే నమ్మకంతో ప్రజలు నిలిచిన తీరు ప్రాంతంలో విస్తృత చర్చనీయాంశమైంది. విజయం సాధించిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను మాజీ ఎంపీపీ మధుసూదనరెడ్డి స్వయంగా సన్మానించారు. పదునైన వ్యూహాలు, కసి, పట్టుదల రాజకీయాల్లో ఎంతటి అద్భుత ఫలితాలు ఇస్తాయో పిన్నింటి మధుసూదన్ రెడ్డి మరోసారి నిరూపించారు. “తన వారి వెన్నంటి దట్ ఇస్ పిన్నింటి” అనే మాటను జనం మరోసారి నమ్మేలా చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.






## తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి ఘన సన్మానించిన మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్



**షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం):** కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన జయప్రద జగన్మోహన్ రెడ్డిని మాజీ సర్పంచ్ మైసిగళ్ల రమాదేవి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె పూలమాల వేసి, శాలువ కప్పి అభినందనలు తెలియజేశారు. గ్రామాభి వృద్ధి కోసం ప్రజలు నమ్మకం ఉంచి ఎన్నుకున్న సర్పంచ్ జయప్రద గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.




## మదనపల్లి పాత తండాలో నీలం మోహన్ నాయక్ జయకేతనం



- **హస్తానికి జై కొట్టిన మదనపల్లి పాత తాండ గిరిజనులు**
- **వార్ వన్ సైడ్ గా విజయం సాధించిన నీలం మోహన్ నాయక్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరంనిజం ప్రతినిధి):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి పాత తండాలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి వాంకడావత్ నీలం మోహన్ నాయక్ ఘన విజయం సాధించారు. వార్ వన్ సైడ్ అన్నట్లుగా 155 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచ్ అభ్యర్థిగా నీలం మోహన్ నాయక్ విజయం సాధించడంతోపాటు 8 గ్రామపంచాయతీ వార్డుల్లో 7 స్థానాలను ఏకపక్షంగా కైవసం చేసుకొని సత్తా చాటారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి పాత తండా సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ మద్దతుగారు సర్పంచ్ అభ్యర్థి వాంకడావత్ నీలం మోహన్ నాయక్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు పోటీపడ్డారు. అయితే హెూరాహెూరీగా జరిగిన పోటీలో 660 ఓట్లకు గాను నీలం మోహన్ నాయక్ కు 418 ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో 155 ఓట్ల మెజార్టీతో నీలం మోహన్ నాయక్ సర్పంచ్ గా విజయం సాధించారు. అంతే కాకుండా మొత్తం 8 వార్డులకు గాను 7 వార్డులను ఏకపక్షంగా కైవసం చేసుకుని సత్తా చాటారు.

### నిన్న వైస్ ఎంపీపీ.... నేడు సర్పంచ్

మదనపల్లి పాత తండా కు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి నీలం మోహన్ నాయక్ నిన్నటి వరకు శంషాబాద్ వైస్ ఎంపీపీ గా కొనసాగారు. ఇటీవల మదనపల్లి పాత తండా సర్పంచ్ పదవి ఎస్టి మహిళలకు కేటాయించడంతో నీలం మోహన్ నాయక్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల్లో ఆమె ప్రజల మద్దతు తో ఇప్పుడు సర్పంచ్ గా ఎన్నికయ్యారు.



## వెంకమ్మగూడలో కొత్త సర్పంచ్ అశోక్‌కు ఘన సన్మానం

**షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మ గూడ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన అశోక్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులను కూడా గ్రామ పెద్దలు, ప్రజానీకం పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందించారు. విజయోత్సాహంతో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు.





## దూసకల్ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి

**షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం)** : ఫరూక్‌నగర్ మండలం దూసకల్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జ్యోతిర్మయి అంజి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన అందించేందుకు కృషి చేయాలని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం పట్ల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. సర్పంచ్ జ్యోతిర్మయి అంజి, వార్డు సభ్యులు ఆయన్ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్వరప్ప, మాజీ ఎంపిటిసి చందు యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగారం యాదయ్య, నందు గౌడ్, ఆంజనేయులు గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







నగరనిజం



# కాచారం కా బాద్షా రామ్ గోపాల్





- రెండోసారి సర్పంచ్ గా ఎన్నికైన పొగాకు రాంగోపాల్
- 215 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ సీటును కైవసం చేసుకున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రామ్ గోపాల్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కాచారం సర్పంచ్ పదవికి రెండోసారి ఎన్నికయ్యారు కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ పొగాకు రామ్ గోపాల్. హొరా హొరీగా జరిగిన పంచాయితీ పోరులో రామ్ గోపాల్ రెండవసారి సర్పంచ్ గా ఎన్నికై రికార్డ్ సృష్టించారు. ఈ మేరకు తన సమీప ప్రత్యర్థి దర్గ సత్తయ్య పై 215 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆయన వరుసగా రెండోసారి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. శంషాబాద్ మండలం లోని కాచారం గ్రామానికి ప్రస్తుతం సిట్టింగ్ సర్పంచ్ గా కాంగ్రెస్ నేత పొగాకు రామ్ గోపాల్ కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో కాచారం సర్పంచ్ పదవి మరోసారి బీసీలకు రిజర్వ్ కావడంతో సిట్టింగ్ సర్పంచ్ కాంగ్రెస్ నేత అయిన పొగాకు రాంగోపాల్ సర్పంచ్ పదవికి బరిలో దిగారు. మరోవైపు ఆయనకు ప్రత్యర్థిగా మాజీ పట్వారి దర్గ సత్తయ్య పోటీలో నిలుచున్నారు. అయితే గురువారం నాడు జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో కాచారం ప్రజలు సిట్టింగ్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నేత పొగాకు రామ్ గోపాల్ కు మరోసారి సర్పంచ్ గా పట్టం కట్టారు. ఈ మేరకు తన సమీప ప్రత్యర్థి దర్గ సత్తయ్య పై 215 ఓట్ల మెజార్టీతో రామ్ గోపాల్ రెండవసారి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. కాచారం గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ముగిశాక రెండింటికి కౌంటింగ్ మొదలుపెట్టారు. అయితే కౌంటింగ్ ప్రక్రియ రాత్రి పొద్దు పోయేవరకు కొనసాగడంతో ఫలితం ఆలస్యం అయ్యింది. ఎన్నికల ఫలితాల అనంతరం సర్పంచ్ గా ఎన్నికైన రామ్ గోపాల్ ను కాంగ్రెస్ శ్రేణులతో పాటు గ్రామస్తులు అభినందించారు. గ్రామంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు సర్పంచ్ గా రెండోసారి ఎన్నికైన పొగాకు రామ్ గోపాల్ ను అభినందిస్తూ ఘనంగా సన్మానం నిర్వహించారు.

# జూకల్ హెూరాహెూరి పోరులో విజయం సాధించిన రాళ్ల బండి ఐలమ్మ





- విజయం అనంతరం ఏనుగు మదన్మోహన్ రెడ్డి, ఏనుగు మురళీధర్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరనిజం ప్రతినిధి):**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ గ్రామపంచాయతీకి హెూదా హెూరిగా జరిగిన పంచాయతీ ఎన్నికల పోరులో రాళ్ల బండి అయిలమ్మ జయ కేతనం ఎగురవేశారు. అటు బీఆర్ఎస్ ఇటు భారతీయ జనతా పార్టీల మద్దతు దారు సర్పంచి అభ్యర్థిగా బరిలో దిగిన అయిలమ్మ.....హెూరాహెూరీగా జరిగిన పోరులో విజయం సాధించి సర్పంచ్ సీటును కైవసం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఈసారి జనరల్ స్థానంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవి కోసం మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి తో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా రాళ్ల బండి అయిలమ్మ ను రంగంలో దింపారు. అయితే హెూరా హెూలీ గా జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల పోరులో జూకల్ ప్రజలు అనూహ్య రీతిలో తీర్పునిచ్చారు. ఈ మేరకు బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా రాళ్ల బండి అయిలమ్మ బరిలో దిగారు. ఈ నేపథ్యంలో నువ్వా నేనా అన్నట్లుగా సాగిన పంచాయతీ ఎన్నికల పోరాటంలో జూకల్ ప్రజలు రాళ్ల బండి అయిలమ్మ కు జై కొట్టారు. ఈ నేపథ్యంలో తన సమీప ప్రత్యర్థి మల్లారెడ్డి పై 264 ఓట్ల భారీ ఆదిత్యంతో సర్పంచ్ గా విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రాళ్ల బండి అయిలమ్మ తో పాటు ఎన్నికల్లో విజయం సాధించిన ఇతర వార్డు సభ్యులకు గెలుపు పత్రాలను అందజేశారు.

### ఏనుగు బ్రదర్స్ ఆశీస్సులు తీసుకున్న నూతన సర్పంచ్

శంషాబాద్ మండలం లోని జూకల్ సర్పంచ్ గా ఎన్నికైన రాళ్ల బండి అయిలమ్మ పోలింగ్ కేంద్రం నుంచి నేరుగా తన గెలుపుకు కారకు లైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఏనుగు మదన్మోహన్ రెడ్డి, ఏనుగు మురళీధర్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేయండి.. గోరటి వెంకటేశంను గెలిపించండి

- నందివనపర్తి మాజీ ఎంపీటీసీ వర్త్యవత్ రజిత - రాజునాయక్



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 ( నగరనిజం ) :** బీఆర్ఎస్ అభ్యర్థులకే ప్రజలంతా పట్టం కట్టాలని నందివనపర్తి మాజీ ఎంపీటీసీ వర్త్యవత్ రజిత - రాజునాయక్ అన్నారు. శుక్రవారం యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశంకు మద్దతుగా గ్రామంలో మాజీ ఎంపీటీసీ వర్త్యవత్ రజిత - రాజునాయక్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలంతా గమనించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం చెందిందని దుయ్యబట్టారు. ఇప్పటికీ గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో కనిపిస్తుందని అన్నారు. అభివృద్ధి,సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. కాంగ్రెస్ మాయమాటలు ఓటర్లు నమ్మొద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశంను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. కావున గ్రామ ప్రజలంతా మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి గోరటి వెంకటేశంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



### బాలాజీ నగర్ యువకుడు అదృశ్యం



**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 12:** బాలాజీ నగర్ మహంకాళి ఆలయం పరిసరాలకు చెందిన బానోతు బద్రి (వయస్సు 20), తండ్రి మంగత తెలిపిన వివరాల ప్రకారం గత కొద్దికాలంగా బాలాజీ నగర్ లో నివసిస్తూ ఒక స్వ కార్మిక పనిలో ఉన్నాడు. తేదీ 07-12-2025 ఉదయం 10 గంటలకు పనికి వెళు త్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరిన బద్రి తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో ఆందోళన చెందిన తండ్రి మంగత పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో అన్వేషించినా ఎక్కడా కనపడలేదు. ఫోన్ సంప్రదించడానికి ప్రయత్నించినా స్విచ్ ఆఫ్ గా వస్తోంది.

## మక్తగూడ గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 12 నగర నిజం :** కొత్తూరు మండలం మక్త గూడ గ్రామ సర్పంచిగా గెలిచిన బోకుల శ్రీరాములను మరియు ఉపసర్పంచ్ ఎలిగని రాములు గౌడ్,వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ రాజు బీఆర్ఎస్ నాయకులు తదితరులు మొదల్లగూడలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్న రాజు.

## ఈదులపల్లి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 12 నగర నిజం** నందిగామ మండలం ఈదులపల్లి గ్రామ సర్పంచిగా గెలిచిన బంటారం సులోచన గణేష్ గౌడ్,ఉపసర్పంచ్ పనారీ సంధ్యా శేఖర్,వార్డు సభ్యులను సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరసింహులు జయరాం,అచ్చు గారి బాలయ్య నరసింహులు. పి శ్యామల మల్లేష్ ,రాళ్ల బండి శ్రవణ్ కుమార్,జై. శ్రీధర్ గౌడ్, జై బాల కిష్టయ్య, అచ్చుగారి నవీన్, జి .శివ గౌడ్, బి .సాయి గౌడ్ ,సి శివరాజ్,వి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకమ్మగూడలో సర్పంచ్ గొల్లపల్లి అశోక్, ఉపసర్పంచ్ వడ్డే యాదయ్య సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో సర్పంచ్‌గా గెలిచిన గొర్లపల్లి అశోక్, ఉపసర్పంచ్ వడ్డే యాదగిరి, విలేజ్ పార్టీ ప్రెసిడెంట్ గొర్లపల్లి విజయ్‌లను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో కొత్త జోష్‌తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గోర్లపల్లి అశోక్ గెలుపు కోసం శ్రమించిన బిఆర్ఎస్ కార్యకర్తలను కూడా ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్ద షాపూర్ సర్పంచ్‌గా దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్





- హెూరాహెూరి పోరులో జెండా ఎగరేసిన కాంగ్రెస్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్
- హెూరాహెూరీ పోరులో బీఆర్ఎస్ అభ్యర్థి చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ పై విజయం సాధించిన అయిలమ్మ

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరంనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుచరుడు దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఘనవిజయం సాధించారు. నువ్వా నేనా అన్నట్లుగా సాగిన పెద్ద షాపూర్ ఎన్నికల పోరులో బీఆర్ఎస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థి చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ పై 56 ఓట్ల ఆదిత్యంతో విజయ బావుటా ఎగిరే సారు. శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ సర్పంచ్ పదవి ఈసారి బీసీ మహిళకు రిజర్వ్ చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నేత శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ తన కోడలు చెక్కల స్పందన ను ఎన్నికల బరిలో దింపారు. మరోవైపు చివరి నిమిషంలో గులాబీ గూటి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులతో తన సతీమణి దేవులపల్లి సునీత గౌడ్ ను సర్పంచ్ పదవికి బరిలో దింపారు. ఈ నేపథ్యంలో గురువారం రోజు జరిగిన పోలింగ్ లో తన సమీప ప్రత్యర్థి చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ పై 56 ఓట్ల తేడాతో విజయం సాధించారు దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్. పెద్ద షాపూర్ సర్పంచ్ స్థానానికి ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా సాగింది. అయితే చివరికి అదృష్ట లక్ష్మి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ను వరించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందాలు మిన్నంటాయి. హెూరాహెూరి పోరులో విజయాన్ని కట్టబెట్టిన పెద్ద షాపూర్ గ్రామ ప్రజలకు దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు. ఐదేళ్లు ప్రజలకు సేవ చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని భరోసా ఇచ్చారు. మరోవైపు పెద్ద షాపూర్ సర్పంచ్ గా ఎన్నికైన దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ను స్థానిక నేతలు అభినందించారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

నగరనిజం

13 శనివారం, డిసెంబర్ 2025

## హైదరాబాద్‌లో కొత్త కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్‌ను ప్రారంభించిన నాగార్జున మరియు శ్రీలీల




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12( నగర నిజం ప్రతినిధి):** భారతదేశంలో ఎక్కువమంది విశ్వసించే ప్రముఖ ఆభరణాల కంపెనీలలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్, నేడు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని పంజాగుట్ట- బేగంపేట మెయిన్ రోడ్ లో తమ సరికొత్త షోరూమ్ ను ప్రారంభించింది. ఈ ప్రాంతంలో బ్రాండ్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ ను సినీ నటులు నాగార్జున, శ్రీలీల ప్రారంభించారు. ఈ షోరూమ్ కళ్యాణ్ జ్యువెలర్స్ కు చెందిన అద్భుతమైన డిజైన్ల శ్రేణిని అందిస్తుంది, వీటిలో ముహూరత్ (వివాహ ఆభరణాల శ్రేణి ), ముద్ర (చేతితో తయారు చేసిన యాంటిక్ ఆభరణాలు), నిమా (టెంపుల్ జ్యువెలరీ) మరియు మరెన్నో ప్రసిద్ధ స్వంత బ్రాండ్ లు ఉన్నాయి. విలాసవంతమైన వాతావరణంలో కళ్యాణ్ జ్యువెలర్స్ అందించే వివిధ సిగ్నేచర్ జ్యువెలరీ శ్రేణి నుండి విస్తృతమైన డిజైన్ల కలెక్షన్ తో కొత్త షోరూమ్ ఈ ప్రాంతంలోని కస్టమర్లకు సాటిలేని షాపింగ్ అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, "కళ్యాణ్ జ్యువెలర్స్ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం నిజంగా మాకు చాలా ఆనందంగా ఉంది. నమ్మకం, పారదర్శకత, కస్టమర్- ముందు సిద్ధాంతంను నిరంతరం సమర్థించే బ్రాండ్ కు ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా ఉంది" అని అన్నారు. ఈ నగరంలోని ఆభరణాల ప్రేమికులు కళ్యాణ్ జ్యువెలర్స్ పట్ల తమ ఆప్యాయత, ప్రేమ, మద్దతును చూపుతారని మేము విశ్వసిస్తున్నాము, అదే సమయంలో బ్రాండ్ యొక్క అసాధారణ సేవా ప్రమాణాలను, దాని విభిన్న శ్రేణి అద్భుతమైన ఆభరణాల కలెక్షన్ లను అభినందించగలరని నమ్ముతున్నాము" అని శ్రీలీల అన్నారు. ఈ ప్రారంభం గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "హైదరాబాద్ లో మా కొత్త షోరూమ్ ప్రారంభంతో, మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను నిజంగా తీర్చే సమగ్ర షాపింగ్ గమ్యస్థానాన్ని సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము, కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క కాలాతీత విలువలైన నమ్మకం మరియు పారదర్శకతలో లోతుగా పాతుకుపోయి, ప్రపంచ స్థాయి వాతావరణం, సేవలద్వారా ఉన్నతమైన అనుభవాన్ని అందించాలనే మా నిబద్ధతకు కట్టుబడి వున్నాము" అని అన్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, కళ్యాణ్ జ్యువెలర్స్ ప్రత్యేకమైన ఇన్-స్టోర్ ఆఫర్ లను ప్రకటించింది. సాదా బంగారు ఆభరణాల కోసం వాల్యూ ఎడిషన్ పై గ్రాముకు ఫ్లాట్ రూ. 750 తగ్గింపు, ప్రీమియం & స్టడెడ్ ఆభరణాల వాల్యూ ఎడిషన్ పై గ్రాముకు ఫ్లాట్ రూ. 1500 తగ్గింపు మరియు టెంపుల్ & యాంటిక్ఆ భరణాల వాల్యూ ఎడిషన్ పై గ్రాముకు రూ. 1000 తగ్గింపు ఉన్నాయి. బ్రాండ్ యొక్క స్పెషల్ గోల్డ్ బోర్డ్ రేటు, మార్కెట్లో అత్యల్పమైనది మరియు అన్ని షోరూమ్ లలో ఒకే రీతిగా ఉంటుంది, ఇది పరిమిత కాలానికి వర్తిస్తుంది. కళ్యాణ్ జ్యువెలర్స్ లో విక్రయించబడే అన్ని ఆభరణాలు బిఐఎస్- హాల్ మార్క్ చేయబడ్డాయి. బహుళ స్వచ్ఛత పరీక్షలను ఎదుర్కొంటాయి. అదనంగా, కస్టమర్లు కళ్యాణ్ జ్యువెలర్స్ 4-లెవల్ అష్యూరెన్స్ సర్టిఫికేట్ ను అందుకుంటారు. బంగారు స్వచ్ఛతకు హామీ, ఉచిత జీవితకాల నిర్వహణ, వివరణాత్మక ఉత్పత్తి సమాచారం మరియు పారదర్శక మార్పిడి, బై-బ్యాక్ పాలసీలు బ్రాండ్ యొక్క నమ్మకం మరియు పారదర్శకతకు నిబద్ధతను పునరుద్ఘాటిస్తాయి.

ఈ షోరూమ్ లో కళ్యాణ్ యొక్క ప్రసిద్ధ అంతర్గత బ్రాండ్ లు కూడా వున్నాయి. వాటిలో ముహూరత్ (వెడ్డింగ్ జ్యువెలరీ శ్రేణి), ముద్ర (హ్యాండ్ క్రాఫ్టెడ్ యాంటిక్ జ్యువెలరీ), నిమా (టెంపుల్ జ్యువెలరీ), గ్లో (డ్యాన్సింగ్ వజ్రాలు), జియా (సాలిటైర్ లాంటి వజ్రాల ఆభరణాలు), అనోఖి (అన్ కట్ వజ్రాలు), అపూర్వ (ప్రత్యేక సందర్భాలలో వజ్రాలు), అంతరా (వెడ్డింగ్ వజ్రాలు), హీరా (డైలీ వేర్ వజ్రాలు), రంగ్ (విలువైన స్టోన్స్ జ్యువెలరీ) మరియు ఇటీవల ప్రారంభించబడిన లీల (రంగురాళ్ళుమరియు వజ్రాల ఆభరణాలు) ఉన్నాయి. బ్రాండ్, దాని కలెక్షన్ లు మరియు ఆఫర్గురించిమరింతసమాచారంకోసం,https://www.kalyanjewellers.net/2నియమనిబంధనలు వర్తిస్తాయి

# పాల్మాకుల్‌లో దుమ్మురేపిన కోటేశ్వర్ గౌడ్





- హోరాహోరి పోరులో హస్తం హవా
- 1156 ఓట్ల భారీ ఆధిక్యంతో సర్పంచ్ సీటును కైవసం చేసుకున్న కట్కూరి కోటేశ్వర్ గౌడ్
- 3వ స్థానానికి పరిమితమైన సిట్టింగ్ సర్పంచ్ అభ్యర్థి సుష్మ రాజభూపాల్ గౌడ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగర నిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామపంచాయతీకి ఉత్కంఠ భరితంగా సాగిన పంచాయతీ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ సత్తా చాటారు. హేమా హేమీల పోరులో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 1156 ఓట్ల భారీ ఆధిక్యంతో జయ కేతనం ఎగురవేశారు కాంగ్రెస్ అభ్యర్థి కట్కూరి కోటేశ్వర్ గౌడ్. మరోవైపు గట్టి పోటీ ఇస్తారు అనుకున్న భారతీయ జనతా పార్టీ సిట్టింగ్ సర్పంచ్ అభ్యర్థి పంతంగి సుష్మా రాజ్ భూపాల్ గౌడ్ మూడవ స్థానానికి పరిమితం కావడం చర్చనీయాంశంగా మారింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో పాల్మాకుల్ మేజర్ గ్రామపంచాయతీ. ఇక్కడ 5000 పైగా ఓటర్లు ఉన్నారు. ఈసారి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం జనరల్ కావడంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలు పంచాయతీ ఎన్నికలను సవాలు గా తీసుకున్నాయి. సిట్టింగ్ సర్పంచ్ గా ఉన్న భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ సతీమణి ఈసారి ఎన్నికల్లో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఎన్నికల బరిలో దిగారు. అయితే పాల్మాకుల్ లో భారతీయ జనతా పార్టీకి గట్టిపట్టు ఉండడం తో ఆ పార్టీ అభ్యర్థిని ఓడించడం ఇతర పార్టీలకు సవాలుగా మారింది. ఈ తరుణంలో గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని స్థానికుడైన శంషాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ సర్పంచ్ స్థానానికి బరిలో దిగాలని గత కొంతకాలంగా వ్యూహం రచిస్తున్నారు. అయితే అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వర్గీయులు కోటేశ్వర్ గౌడ్ నిర్ణయాన్ని విభేదిస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఎంపీటీసీ రవి నాయక్ ను ఎన్నికల బరిలో దింపారు. అయితే పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వర్గీయులతో విభేదించిన కోటేశ్వర్ గౌడ్ "తగ్గేదే లే" అంటూ తాను కూడా సర్పంచ్ పదవికి బరిలో దిగారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరు అభ్యర్థులు పోటీకి దిగడంతో ఇద్దరి మధ్యన భారతీయ జనతా పార్టీ సిట్టింగ్ సర్పంచ్ అభ్యర్థి పంతంగి సుష్మా రాజ్ భూపాల్ గౌడ్ విజయం సాధిస్తారని అందరూ భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ పాల్మాకుల్ ఓటర్లు తీర్పు చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు జరిగిన హోరాహోరీ పోరులో తన సమీప ప్రత్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వర్గీయుడు అయిన మరో కాంగ్రెస్ అభ్యర్థి రవి నాయక్ పై 1156 ఓట్ల ఆధిక్యంతో కట్కూరి కోటేశ్వర్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి కట్కూరి కోటేశ్వర్ గౌడ్ కు మొత్తం 2331 ఓట్లు రాగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనుచరుడైన మరో కాంగ్రెస్ అభ్యర్థి రవి నాయక్ కు 1175 ఓట్లు వచ్చాయి. ఇక ఈసారి ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తారు అనుకున్న భారతీయ జనతా పార్టీ సిట్టింగ్ సర్పంచ్ అభ్యర్థి పంతంగి సుష్మా రాజ్ భూపాల్ గౌడ్ కు కేవలం 521 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పాల్మాకుల్ ఓటర్లు అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కోటేశ్వర్ గౌడ్ ను సర్పంచ్ పదవికి ఎన్నుకున్నారు.

### పాల్మాకుల్ లో కోటేశ్వర్ గౌడ్ విజయోత్సవ ర్యాలీ

పాల్మాకుల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో అనూహ్య రీతిలో సర్పంచ్ స్థానానికి కోటేశ్వర్ గౌడ్ ఎన్నిక కావడంతో ఆయన అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఫలితాలు వెలువడ గానే పాల్మాకుల్ లో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్.... పాలమాకుల్ ఓటర్లతో పాటు తన విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్, పిడికిరాళ్ల అశోక్ గౌడ్, పాశం ఆంజనేయులు గౌడ్, పిడికిరాళ్ల ఆంజనేయులు గౌడ్, నీరటి విఠల్ ముదిరాజ్,బోద్ధం రమేష్ యాదవ్, సుమన్ గౌడ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



### చాకలి దాని గుట్ట తండా సర్పంచ్ భారీ మెజారిటీతో గెలుపొందిన గబ్రు చౌహాన్ సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,



**షాద్ నగర్, 12 డిసెంబర్ (నగర నిజం) :**నందిగామ మండలంలోని చాకలి దాని గుట్ట తండాలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన గబ్రు చౌహాన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండా అభివృద్ధి కోసం గబ్రు చౌహాన్ ఎన్నో కష్టాలు పడ్డారని, నూతన సర్పంచ్ మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, తండా అభివృద్ధికి తాను ప్రత్యేక నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్, కిషన్ నాయక్, రూప్ సింగ్, చందర్, లింబ్య, ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు శ్రీను నాయక్, నాగేష్ నాయక్, పి. శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మోత్కులగూడ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 12 నగర నిజం** నందిగామ మండలం మోత్కుల గూడా గ్రామ సర్పంచిగా గెలిచిన లావణ్య రమేష్,ఉపసర్పం చ్ వానరాశి నరసింహ,వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచ్ నరసింహ తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను మాజీ సర్పంచ్ ని బీఆర్ఎస్ నాయకులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సన్మానం చేశారు.

## కవ్వగూడలో సత్తా చాటిన స్వతంత్ర అభ్యర్థి కుక్కల ఇందిర





- 765 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచ్‌గా ఎన్నికైన కుక్కల ఇందిర ఈశ్వరయ్య

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ గ్రామపంచాయతీ పోరులో సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన కుక్కల ఇందిర ఈశ్వరయ్య ముదిరాజ్ సత్తా చాటారు. హోరా హోరీగా జరిగిన పోరులో 765 ఓట్ల భారీ మెజార్టీతో ఆమె సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా 10 గ్రామపంచాయతీ వార్డులకు గాను 7 వార్డులను ఏకపక్షంగా గెలుచుకొని కవ్వగూడ పై చేయి సాధించారు. శంషాబాద్ మండలంలోని కవ్వగూడ సర్పంచ్ స్థానాన్ని ఈసారి బీసీ మహిళలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ తరఫున ప్రస్తుత సిట్టింగ్ సర్పంచ్ దేవర కొండ రమేష్ యాదవ్ సతీమణి దేవర కొండ సుజాత ఎన్నికల బరిలో దిగారు. మరోవైపు గ్రామంలో యువ నేతగా ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న కుక్కల బాలు ముదిరాజ్ తన తల్లి కుక్కల ఇందిర ఈశ్వరయ్య ను సర్పంచ్ స్థానానికి ఎన్నికల బరిలో దింపారు. మరోవైపు సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన మరో అభ్యర్థి మెట్టు శ్రీదేవి రాజేందర్ దేవరకొండ సుజాత రమేష్ యాదవ్ కు మద్దతుగా పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో సిట్టింగ్ సర్పంచ్ సతీమణి దేవరకొండ సుజాత, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన కుక్కల ఇందిర కు మధ్యన గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్యన జరిగిన హోరాహోరీ పోరులో కవ్వగూడ ప్రజలు కుక్కల బాలు ముదిరాజ్ తల్లి అయిన కుక్కల ఇందిర ఈశ్వరయ్య కు జై కొట్టారు. ఈ ఎన్నికల్లో ఆమె 765 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించి సర్పంచ్ పదవికి ఎన్నికయ్యారు. మరోవైపు 10 వార్డులకు గాను 7 వార్డులను సైతం ఇందిర ఈశ్వరయ్య ప్యానెల్ సభ్యులు గెలుచుకోవడం విశేషం.

### సర్పంచ్ కుక్కల ఇందిరను ఘనంగా సన్మానించిన నేతలు

కవ్వగూడ గ్రామానికి నూతన సర్పంచిగా ఎన్నికైన కుక్కల ఇందిరా ఈశ్వరయ్య ముదిరాజ్ ను పలువురు స్థానిక నేతలు ఘనంగా సన్మానించారు. శుక్రవారంనాడు ఆమె నివాసానికి చేరుకున్న పలువురు నేతలు ఇందిర ఈశ్వరయ్య తో పాటు ఆమె విజయానికి కారకుడు అయిన కుమారుడు కుక్కల బాలు ముదిరాజ్ ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఇందిర ప్యానల్ నుండి విజయం సాధించిన వార్డు సభ్యులను సైతం నాయకులు ఘనంగా సన్మానించారు.

## నర్కూడ ప్రజలకు రుణపడి ఉంటా





- సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్
- గడ్డం శేఖర్ యాదవ్ ను ఘనంగా సన్మానించిన నేతలు

**రాజేంద్రనగర్,డిసెంబర్ 12 (నగరనిజం ప్రతినిధి):** భారీ మెజార్టీతో సర్పంచ్ గా తనకు అవకాశాన్ని కల్పించిన నర్కూడ ప్రజలకు రుణపడి ఉంటానని నూతన సర్పంచ్ గా ఎన్నికైన శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ప్రకటించారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన గడ్డం శేఖర్ యాదవ్ ను శుక్రవారం నాడు షాద్నగర్ తో పాటు గ్రామానికి చెందిన పలువురు నేతలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. షాద్నగర్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులతో పాటు శంషాబాద్ మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీజ్, నర్కూడ 10వ వార్డు సభ్యుడు చౌట రాజు యాదవ్ తదితర నేతలు గడ్డం శేఖర్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్..... ప్రజలు భారీ మెజార్టీతో తనను సర్పంచ్ గా గెలిపించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. త్వరలోనే తానే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కృతజ్ఞతలు చెబుతానని ప్రకటించారు. నర్కూడ ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిళ్లకు లొంగకుండా తనకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించినందుకు ధన్యవాదాలు చెప్పారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తానని ప్రకటించారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు తన విజయానికి కృషిచేసిన శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ తదితర కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అందరికీ గడ్డం శేఖర్ యాదవ్ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE